ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.06.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కెనడాలోని Kananaskis, లో ఈ రాత్రి జరిగే జీ7 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు.

2. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారిలో ఇంతవరకు 162 మందిని గుర్తించారు.

3. సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేదికి సైనిక దళాల మాజీ ప్రధాన అధికారులకు మధ్య రెండు రోజుల చర్చ కార్యక్రమం చీఫ్ చింతన్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది.

4. నైరుతి ఋతు పవనాల ప్రభావంతో ఉత్తర భారత దేశంలో అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి.

5. లండన్ లో జరుగుతున్న FIH Hockey Pro League లో భారత మహిళల జట్టు ఇంకొంచెం సేపట్లు Argentinaతో తలపడుతుంది.

**EVE.PM CANADA VISIT**:

కెనడాలోని Kananaskis, లో ఈ రాత్రి జరిగే జీ7 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. ఇంధన భద్రత భవిష్యత్తు, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, మారుతున్న ప్రపంచంలో అందుబాటు పెంచడం అనే అంశాల పైన చర్చల్లో ఆయన పాల్గొంటారు. జి -7 శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి పాల్గొనడం వరుసగా ఇది ఆరవసారి. జి ఏడు దేశాల నాయకులతోనూ, అవుట్ రీచ్ ఆహూత దేశాల

నాయకులతోను, అంతర్జాతీయ సంస్థల అధిపతులతోనూ ఈ సదస్సు సందర్భంగా ముఖ్యమైన భౌగోళిక అంశాలపై మోడీ చర్చలు జరుపుతారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ తో సహా అనేకమంది నాయకులతో ఆయన ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరుపుతారు. ప్రపంచంలో అనేక దేశాలు తీవ్రమైన ఘర్షణలో ఉన్న తరుణంలో జి-7 సదస్సు జరుగుతోంది. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం – రష్యా, యుక్రెన్ మధ్య కూడా ప్రస్తుతం యుద్ధాలు జరుగుతున్నాయి. పెహల్గామ్ లో ఉగ్రవాద దాడి ఆపరేషన్ సింధూరం అనంతరం ప్రధానమంత్రి పర్యటన ప్రాముఖ్యత సంతరించుకుంది.

NSD

**EVE GUJ-DNA TEST**:

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారి డిఎన్ఏ శాంపుల్స్ మ్యాచింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇంతవరకు 162 డిఎన్ఏ శాంపిల్స్ గుర్తించారు. గుజరాత్ హోం శాఖ మంత్రి హర్ష సంఘవి ఈరోజు సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేశారు. కేంద్ర సంస్థలతో సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం ఫోరెన్సిక్ చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేస్తోందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా, విమాన ప్రమాదం అనంతరం అహ్మదాబాద్ నుంచి లండన్ కు కొత్త కోడ్ సంఖ్యతో ఎయిర్ ఇండియా విమాన సేవ ఈరోజు విమానం అందుబాటులో లేని కారణంగా రద్దయింది. గగన తలంలో ఉన్న పరిమితులు, అదనపు ముందు జాగ్రత్త చర్యల కారణంగా ఈ విమాన సేవను రద్దు చేశారు.

NSD

**ARMY CHIEF CHINTAN**:

సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేదికి సైనిక దళాల మాజీ ప్రధాన అధికారులకు మధ్య రెండు రోజుల చర్చ కార్యక్రమం ఛీఫ్స్ చింతన్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. మాచి సైనిక్ అదిపతుల వ్యవస్థాగతమైన జ్ఞానాన్ని అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు వేదికగా ఈ సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా

మాట్లాడుతూ జనరల్ ద్వివేది... ప్రస్తుతం భారత సైన్యం భవిష్య దిశలో పరివర్తన చేపడుతుండగా మాజీ అధిపతులతో సంప్రదింపులు జరపడం కీలకమని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా సమగ్ర ఆపరేషనల్ బ్రీఫింగ్ తో పాటు భారత నౌకాదళం, వైమానిక దళంతో సమన్వయంతో చేపట్టిన చర్యలను వివరించారు. ఆధునికీకరణకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ప్రవేశపెట్టే చర్యల గురించి వారికి వివరించి, భారత సైన్యం సామర్థ్యాలను పెంచేందుకు అవసరమైన సూచనలు చేయవలసిందిగా మాజీ అధిపతులను కోరారు.

NSD

**ARMY-SHAKTI**:

భారత ఫ్రాన్స్ దేశాల మధ్య సంయుక్త సైనిక విన్యాసం శక్తి లో భారత సైన్యానికి చెందిన బృందం పాల్గొంటుంది. రెండు దేశాల మధ్య సైనిక విన్యాసాల్లో ఎనిమిదవ సంచిక. 18వ తేదీ నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు ఫ్రాన్స్ లో జరుగుతుంది. 90 మంది సిబ్బందితో కూడిన భారత సైన్యంలో ప్రధానంగా జమ్మూ కాశ్మీర్ రైఫిల్స్ కి చెందిన బెటాలియన్ ఉంది. శక్తి పేరిట ద్వైవార్షికంగా రెండు దేశాల సైన్యాల మధ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రెండు సైన్యాలు యుద్ధ చర్యల్లో సమన్వయం సైనిక సంబంధాలను మెరుగుపరచడంలో శిక్షణ పొందుతాయి. భారత్, ఫ్రెండ్స్ దేశాల మధ్య పెరుగుతున్న రక్షణ సహకారానికి శక్తి సంయుక్త విన్యాసాలు కూడా ఒక ప్రధానమైన ఉదాహరణ.

NSD

**VAISHNAW – MANESAR**:

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు మనదేశంలోనే అతిపెద్ద గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టర్మినల్ను హర్యానాలోని మానేసర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన 45 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ టర్మినల్ ద్వారా నాలుగు లక్షల 50 వేల వాహనాలను ఉపయోగించవచ్చునని చెప్పారు. 108 మల్టీ మోడల్ కార్గో టర్మినల్స్ ప్రస్తుతం సిద్ధంగా

ఉన్నాయని, త్వరలో పనిచేయడం ప్రారంభిస్తాయని, దీనివల్ల మల్టీ మోడల్ నెట్వర్క్ కి సంబంధించిన దార్శనికత అవుతుందని అశ్విని వైష్ణవి చెప్పారు. ఈ ప్రక్రియను సరళతరం చేసేందుకు 2021లో తీసుకువచ్చిన సంస్కరణల కారణంగా, అతి స్వల్ప కాలంలోనే టర్మినల్స్ నిర్మాణం పూర్తి చేయగలిగామని వైష్ణవ్ చెప్పారు.

**సౌండ్ బైట్ ... వైష్ణవ్**

రైల్వేలను మెరుగుపరిచేందుకు ఆధునికీకరించేందుకు, పరిశుభ్రత పిలిచేందుకు అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి కూడా వైష్ణవ్ వివరించారు. భారత రైల్వేలకు గత ఏడాది ఎంతో కీలకమని, ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద కార్గో సామర్థ్యం ప్రయాణికుల రవాణా సామర్థ్యం కల దేశంగా మన దేశం నిలిచిందని, 2024లో 720 కోట్ల మంది ప్రయాణించగా, 1,600 మిలియన్ టన్నుల మేరకు సరుకు రవాణా జరిగిందని ఆయన తెలియజేశారు.

NSD

**బ్రేక్**

**BJP-CASTE CENSUS**:

కులగణనకి సంబంధించి ప్రభుత్వ వైఖరి గురించి కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని భారతీయ జనతా పార్టీ ఈరోజు ఆరోపించింది. న్యూఢిల్లీలో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రతినిధి డాక్టర్ సుధాంశు త్రివేది... ప్రభుత్వం జనాభా లెక్కలు చేపట్టాలని నిర్ణయించింది. సామాజిక ఆర్థిక కులగణన కూడా నిర్వహిస్తామని పేర్కొందని స్పష్టం చేశారు. సాంకేతికంగా అయినా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ, చట్టపరమైన నిబంధనలను

అర్థం చేసుకోవాలని అన్నారు. కులగణన జరపడం అనేది కేంద్ర ప్రభుత్వం పరిధిలో విషయమని రాష్ట్రాలకు సంబంధించింది కాదని కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకోవాలని అన్నారు.

**సౌండ్ బైట్ ... సుధాంశ్ త్రివేది**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గురించి ఉదహరిస్తున్నప్పటికీ అక్కడ జరిపింది కేవలం సర్వే అని, జనాభా లెక్కలు కావని కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకోవాలని డాక్టర్ త్రివేది చెప్పారు.

NSD

**AMARNATH-YATRA**:

త్వరలో జరగనున్న అమర్నాథ్ యాత్రకు భద్రత ఏర్పాట్లను కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ ఈరోజు ఒక ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. శ్రీనగర్లోని పోలీస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీస్ డైరెక్టర్ జనరల్, భారత సైన్యానికి చెందిన ఉన్నతాధికారులు, గూఢచార్య సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అమర్నాథ్ యాత్రకు భద్రత సన్నతపై ఒక కార్యాచరణ ప్రణాళికను ఈ సమావేశంలో ఖరారు చేస్తారు. ఎటువంటి భద్రత సవాళ్లు వచ్చినప్పటికీ ఎదుర్కొనేందుకు నివారించేందుకు కూలంకషంగా ప్రణాళికలు వేయవలసిన అవసరం ఉందని అధికారులు చెప్పారు. 3088 మీటర్ల ఎత్తున హిమాలయాల్లో ఉన్న అమర్ నాథ్ పవిత్ర గుహాలయానికి వార్షిక యాత్ర వచ్చే నెల మూడో తేదీన ప్రారంభమై రక్షబంధన్ సందర్భంగా ఆగస్టు 9వ తేదీన ముగుస్తుంది.

NSD

**EVE. IMD-WEATHER**:

సౌరాష్ట్ర కచ్ ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న 24 గంటల పాటు సౌరాష్ట్ర, కచ్, పశ్చిమ బెంగాల్ ఒడిశా, బీహార్, జార్ఖండ్లో భారీ వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు కొనసాగుతాయి. ఇది ఇలా ఉండగా ఢిల్లీ రాజధాని ప్రాంతంలో కూడా ఈ మధ్యాహ్నం భారీ వర్షాలు. నైరుతి రుతుపవనాలు 48 గంటల్లో రాష్ట్ర మొత్తం రుతుపవనాలు వ్యాపిస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది.

NSD

**REV. IRAN-ISRAEL WAR**:

ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య పోరాటం ఇవాళ ఐదవ రోజున కొనసాగుతుండగా అనేక చోట్ల పౌరులు దాడులు ఎదుర్కొంటున్నారు. ఈరోజు పేలుళ్లు జరిగాయి. ఇరాన్ కొత్తగా మళ్లీ కృపనులు ప్రయోగిస్తుందని ఇజ్రాయిల్ సైన్యం అంటుంది. ఇజ్రాయిల్ గడ్డపైనే అత్యంత తీవ్రమైన భారీ క్షిపని దాడికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇరాన్ మీడియా ఆరోపించింది. ఈ ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్లో కనీసం 2024 మంది మరణించగా, ఇజ్రాయిల్ లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ కి ఇజ్రాయిల్ కి మధ్య కాల్పుల విరమణ కంటే మరింత శాశ్వతమైన చర్య తీసుకోవాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు.

NSD

**EVE. FIH WOMEN'S HOCKEY**:

లండన్ లో జరుగుతున్న FIH Hockey Pro League లో భారత మహిళల జట్టు ఇంకొంచెం సేపట్లు Argentinaతో తలపడుతుంది. రాత్రి 8:00 గంటలకు లండన్ లోని Lee Valley

Hockey Tennis Centreలో ఈ మ్యాచ్ జరుగుతుంది. అంతకు ముందు Australiaతో జరిగిన మ్యాచ్ లో భారత జట్టు ఓడిపోయింది.

NSD

**ICC WOMEN'S RANKING**:

ఐసీసీ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్ లో మన దేశానికి చెందిన స్మృతి మందాన్న మళ్లీ నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నారు. 2019 నవంబర్ తర్వాత ఆమె అగ్రస్థానంలో నిలవడం ఇదే మొదటిసారి. 727 రేటింగ్ పాయింట్లతో స్మృతి మందాన అగ్ర స్థానానికి చేరుకున్నారు.

NSD

**EVE.PM CANADA VISIT**:

Prime Minister Narendra Modi will participate in the G-7 Summit at Canada later tonight. He will be participating in G-7 discussions on the future of energy security, technology, infrastructure and investment, to ensure access and affordability in a changing world. This would be the Prime Minister's sixth consecutive participation in the G-7 Summit. Mr. Modi will exchange views with leaders of G-7 countries, other invited outreach countries and Heads of International Organisations on crucial global issues. He will also hold several bilateral meetings at the side-lines of the Summit, including with Canadian Prime Minister Mark Carney. The G-7 meeting is taking place at a time when many countries around the world are engaged in confrontation. A fierce conflict is going on between Iran and Israel, while Russia and Ukraine are also striking each other. After the terrorist attack in Pahalgam and the Operation Sindoor, this visit of Prime Minister Narendra Modi assumes significance. During the G-7 meeting, Prime Minister Modi will discuss many important issues with global leaders. Bilateral meeting with his Canadian couterpart will be the major focus of this visit. Trade with Canada stood at 8.6 billion US dollars in goods and 14.3 billion US dollars in services. There is an immense scope for enhancing cooperation between the two countries in areas like education, space, climate change, Arctic research.